www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 14 మార్చి 2023

పేదల ముంగిటకే వైద్య సేవలు

ప్రజాశక్తి - అంబాజీపేట

పేదల ఇంటి ముంగిటకే మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ఫ్యామిలీ ఫిజీషియన్ పని చేస్తుందని వైద్యాధికారి ఎ.ఇంద్రావతి అన్నారు. ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో కె.పెదపూడి లో సోమవారం ఫ్యామిలీ పిజీషియన్ వైద్యసేవలు అందించారు. వైద్యాధికారి మాట్లాడుతూ 134 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శాంతాకుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎవి.ప్రసాద్, ఎఎన్ఎమ్ సిహెచ్ పద్మజ, ఆశాలు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఇంద్రావతి

అర్జీల పరిష్కారానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

అర్జీదారుల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించేందుకు అధికారుల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో సుమారు 180 మంది అర్జీదారులు తమ తమ సమస్యలను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జెసి ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబులకు అందించారు. ఈ స్పందన కార్య క్రమంలో వికలాంగ, వృద్ధాప్య వితంతు, సామాజిక భద్రతా పింఛన్లు, ఆరోగ్య సమస్యలు, రెవెన్యూ తదితర సమస్యలపై అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని విచారించి నిబంధనలకు లోబడి సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని స్పష్టం చేశారు. ఒక దఫా దాఖలు చేయబడిన అర్జీ మరలా పునరావృతం కాకుండా గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రామ, మండల డివిజన్ స్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అర్జీదారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదన్నారు. గ్రామస్థాయి సమస్యలు గ్రామస్థాయిలోనూ, మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలోనూ, డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోనూ స్పందన కార్యక్రమాలలో సమర్పిస్తే పరిష్కార మార్గాలు కోరాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇంజినీర్ ఎం.బాబురావు డిఆర్‌డిఎ పీడీ వి. శివశంకర్ ప్రసాద్, డిసిహెచ్ఎస్.పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గా రావు దొర, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎ.జైపాల్, పంచాయతీరాజ్ కె.చంటిబాబు, డ్వామా పీడీ, డిపిఒ ఇంచార్జ్ ఎస్.మధుసూదన్ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీ పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

బాధితులకు న్యాయం చేయాలి

అమలాపురం అల్లవరం మండలం గోడిలో అనేక మంది దళితులకు చెందిన భూములు ఆధిపత్య కులాల చేతుల్లో ఉన్నాయని దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ డిమాండ్ చేశారు. సోమవారం కొంత మంది బాధితులు స్పందన లో డిఆర్ఓ. సత్తిబాబుకు బొంతు రమణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి శెట్టిబత్తుల తులసిరావు ఆధ్వర్యంలో బాధితులు అర్జీ అందజేశారు. కార్యక్రమంలో బాధితులు కంచె చంద్రావు, వడ్డి సుధాకర్ రావు, బళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

స్పందనకు ఆరు అర్జీలు

రామచంద్రపురం స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశించడువులోపు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి సింధు అన్నారు. డివిజనల్ స్థాయి అధికారులతోసోమవారం రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరిగింది . కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. మొత్తం 6 అర్జీలు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజనల్ స్థాయి అధికారులు

కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-అమలాపురం/అమలాపురం రూరల్

చిందాదగరువు ఎంపిటిసి సభ్యురాలు మోటూరి కనకదుర్గ, వెంకటేశ్వరరావు దంపతులచే స్పందన కార్యక్రమంలో పాల్గొనే వారందరి కోసం సోమవారం కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా చలివేంద్రాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవికాలంలో కలెక్టరేట్లో ఈ విధంగా ఉదాత్త కార్యక్రమాలకు ఈ దంపతులు ముందుకు రావడం అభినందనీయమని వారిని అభినందించారు. ఆర్‌డిఒ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పలగుప్తం ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల స్థాయి స్పందనలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులు నిర్వహించారు. భూ సంబంధ,నైతు సమస్యలపై పలువురు అర్జీలు అందజేశారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - మండపేట

ఈ నెల 15వ తేదీ బుధవారం నుంచి ఏప్రిల్ 1 వరకు జరుగనున్న ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మండపేట పట్టణంలో 7 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. స్థానిక ఏడిదరోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 420 ద్వితీయ సంవత్సరం 407 మంది, ఆదిత్య కాలేజీలో మొదటి సంవత్సరం 313 ద్వితీయ సంవత్సరం, 302 ఎపిఎస్ కాలేజీలో 365 – 336, విద్యావికాస్ కాలేజీలో 398 – 388, విజ్ఞాన్ లో 347 – 370 వైష్ణవి ఒకేషనల్ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థులు 417 పరీక్షలు రెండవ సంవత్సరం 380 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. సోమవారం ప్రశ్నాపత్రాలను మండపేట పోలీస్టేషన్లో భద్రపరిచామని కస్టోడియన్లు ఎస్‌వి.సూర్యనారాయణ రెడ్డి, ఎస్.సురేష్ రెడ్డి లు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పరీక్షలకు ఏర్పాట్లు

రూ.40 కోట్లతో పట్టణాభివృద్ధి

మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పురపాలక సంఘం పరిధిలో రూ. 40 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ తెలిపారు. సోమవారం రామచంద్రపురపాలక సంఘంలో చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన 2023–24 బడ్జెట్ అంచనాల సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రూ.40 కోట్ల అభివృద్ధి నిధులతో వివిధమౌలిక సదుపాయాల కల్పనతో పాటు రామచంద్రపురంపట్టణాన్ని సుందరీకరించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి తోడు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 కోట్ల 75 లక్షలు, ప్లాన్ గ్రాంట్ ద్వారా రూ.20 లక్షలతో వివిధ అభివృద్ధి పనులుచేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధముగా గడప..గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.2కోట్ల 40 లక్షలు నిధులు వెచ్చించనున్నట్లు వివరించారు. కొన్నిఏళ్లు రామచంద్రపురం పరిసర ఇరిగేషన్ కాలువల్లో చనిపోయిన పందుల మృతకళేబరాలు ఉన్నాయని వీటి వలన అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపైమంత్రిస్పందిస్తూ తక్షణం ఇరిగేషన్ సంబంధించిన ఇంజినీర్లతో మాట్లాడి వాటిని తొలగించే విధంగా పలుసూచనలుచేశారు. చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ రామచంద్రపురం పురపాలక సంఘానికి 2023–24 సంవత్సరానికే రాబడి ఆదాయం రూ.10 కోట్ల 10 లక్షల 90 వేలు ఐదు వందలకు గాను, ఖర్చు రూ.8 కోట్ల 8 లక్షల 50 వేల 867 అని తెలిపారు. మూలధన ఆదాయం కింద రూ.46 కోట్ల 38 లక్షలకుగాను మూలధన ఖర్చులు నిమిత్తం రూ.49 కోట్ల 39 లక్షల 50 వేలకు గాను తెలుపుతూ మిగులు నిలవగా రూ.96 లక్షల 46వేల 753గా పేర్కొన్నారు. మునిసిపల్ జనరల్ ఫండ్ నుంచి నీటి సరఫరాకు రూ.65లక్షలు, కాలువలకు రూ.37 లక్షలు, మార్కెట్, పార్కులు, భవనాలు, సామాజిక భవనాలు మల,మూత్రశాలలకు రూ.49 లక్షలతో మొత్తం రూ.2 కోట్ల 63 లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. అదే విధంగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మహిళా శిశు సంక్షేమం కొరకు రూ.2 కోట్ల 28 లక్షలు వెచ్చించనున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. సమావేశంలో రామచంద్రపురం పురపాలక సంఘం సంబంధించిన కౌన్సిలర్లు, కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

రామాంజనేయులు కుటుంబానికి యుటిఎఫ్ అండ

రూ.3 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-కొత్తపేట

యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో భాగంగా కుడుపూడి రామాంజనేయులు కుటుంబానికి రు.3 లక్షల చెక్కు పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర రావు సోమవారం అందజేశారు. మార్చి 1న కుడుపూడి రామాంజనేయులు మరణించారు. మృతుని కుటుంబానికి చెక్కును ఎంఎల్‌సి ఐవి అందజేసి కుటుంబ సభ్యులకు యుటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వర రావు, కుటుంబ సంక్షేమ పథక జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వనాథ్, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.సురేష్, జిల్లా కార్యదర్శులు వై.మురళి, జివి.రమణ, వై.బాలాజి, సిహెచ్.కేశవరావు, ఎ.కాశీ విశ్వేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిలర్లు టి.విజయకష్ణ, కెవిఎస్.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి ఐవి తదితరులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రం పరిధిలోని 33/11కెవి మురమళ్ల, ఐ.పోలవరం సబ్ స్టేషన్ లో మరమ్మతుల నిమిత్తం, లైన్ ట్రీ కటింగ్ మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకా రవికుమార్ సోమవారం తెలిపారు. జి వేమవరం, ఐ.పోలవరం, గుత్తెనదీవి, టి.కొత్తపల్లి, ఎదుర్లంక, పాతఇంజరం, కేశనకుర్రు, తిళ్ళకుప్ప, జిమూలపాలెం, గోగుల్లంక, మురమళ్ళ, కొమరగిరి, పశువులంక,గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచిమ్యాహ్నం 2 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

మురుగు పారేలా చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం దళిత బుల్లిపేటలో డ్రెయిన్ నిర్వహణ సక్రమంగా లేక మురుగునీరు దారి లేక ఇబ్బందులు పడుతున్న బుల్లి పేట వాసులు సమస్య పరిష్కరించాలంటూ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి దృష్టి తీసుకెళ్లారు. సోమవారం ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడి వెంటనే డ్రెయినేజీలను శుభ్రపరచాలని మురుగునీరు వెళ్లేలా , పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ కార్యదర్శి కృష్ణను ఆదేశించారు. ఆయన వెంట మాజీ ఎఎంసి ఛైర్మన్ ముదునూరి రామరాజు చిలుకూరి నాగరాజు తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'

68 మందికి పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెంలో గల పారా స్వచ్ఛంద సేవా సంస్థ నందు సోమవారం విభిన్న ప్రతిభావంతుల కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో ఆరోగ్యం, పౌష్టికాహారానికి సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చాయ్-మిస్సియో వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో రూ.90 వేలు విలువచేసే తొమ్మిది రకాల పౌష్టిక ఆహారాన్ని 68 మందికి అందించారు. ముఖ్య అతిథిగా ఊబలంక పిహెచ్‌సి నుంచి డాక్టర్ షేక్ హసీనా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్ 3, ఎన్ 2 వైరస్ ఉందని ప్రతి ఒక్కరూ కూడా మాస్క్ ధరించి భౌతిక దూరాన్ని పాటించాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించడం జరిగింది. పారా డైరెక్టర్ ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చేస్తున్నవి, తమ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సహకారాలను తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. టిబి కిసంబంధించిన సూపరింటెండెంట్ కెఎస్ఆర్‌కె.రెడ్డి మాట్లాడుతూ రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు వస్తుంటే తప్పకుండా మీరు ఉమ్ము పరీక్ష చేయించుకోవాలన్నారు. కోఆర్డినేటర్స్ సుబ్బాయమ్మ మాట్లాడుతూ బయటికి వెళ్లినప్పుడు తప్పకుండా మాస్క్ ధరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్ బి.మహిమారావు, ఊబలంక పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పారా సంస్థలో పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

రోడ్డు నిర్మాణాలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాట్రేనికోన

నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో అవసరమైన రోడ్ల త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. సోమవారం పెనుమెల్ల నుంచి పి.లక్ష్మీవాడకు వెళ్లే రోడ్డును రూ.కోటి 66 లక్షల అంచనాతో అభివృద్ధి చేయనున్న పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. రోడ్డును నాణ్యతగా తొందరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు రోడ్డు సమస్యలు తో ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను నెరవేర్చుతున్నట్లు అయన తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి., నాయకులు ముమ్మిడివరం నియోజకవర్గం వ్యవసాయ సలహా మండలి సభ్యులు నడింపల్లి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపిపి సాన బోయిన నాగేశ్వరావు, కాశి హనుమంతరావు. జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సంసాని నాగేశ్వరరావు, కందికుప్ప సొసైటీ అధ్యక్షులు. ఏడిద సుబ్బారావు, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్, మండల మహిళా అధ్యక్షురాలు. మోకా చంద్ర నాగరత్నం. తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజలో ఎంఎల్ఎ పొన్నాడ సతీష్

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి-మండపేట

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. సోమవారం ఏడిదలో మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత పనులను పంచాయతీ కార్యదర్శి యు.వీర్రాజుతో కలసి ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో సురక్షిత మంచినీటి పథకంలో భాగంగా 27 మంచినీటి ట్యాంకులు ఉండగా కేశవరం, ద్వారపూడి గ్రామాల్లో మూడు ఇఎస్ఎల్ఆర్ ట్యాంకులు ఉన్నాయన్నారు. సుమారు 79 వేలమందికి కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో 620 చేతిపంపులు ఉన్నాయన్నారు. ప్రతి 15రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులు శుభ్రపరుస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత పనులు సోమవారం చేపట్టామన్నారు.

పల్లంరాజును సత్కరిస్తున్న సర్పంచ్ తదితరులు

తైక్వాండోలో 'తొండవరం' విద్యార్థిని సత్తా

ప్రజాశక్తి - అంబాజీపేట

తొండవరం హై స్కూల్ కు చెందిన విద్యార్థిని చిన్నారి మంద మౌనిక ఇటీవల విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో రెండవ స్థానం సాధించింది. గ్రామ ఉపసర్పంచ్ దిగుమర్తి చిట్టిబాబు ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు, గ్రామ పెద్ద కాప నాగభూషణం మౌనికను, శిక్షణ ఇచ్చిన పితాని త్రిమూర్తులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంబాబు, సతీశ్, నాయకులు మంద వెంకటేశ్వరరావు, మంద రామకష్ణ, కాప దుర్గారావు, ముతాబతుల శేఖర్, సవరపు పెద్ద, నేదునూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మౌనికను సత్కరిస్తున్న సర్పంచ్, పెద్దలు

ఘనంగా రాజ్‌కుమార్ పుట్టినరోజు

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి యువ నాయకులు నేదునూరి రాజ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం పుల్లేటికుర్రులో ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు, నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిటిసి సభ్యులు మంద ఉష భార్గవి రాజేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ బొంతు సూర్యనారాయణ మూర్తి, కీర్తి, శ్రీను, చందన సత్యనారాయణ, సత్తాల నాగరాజు పాల్గొన్నారు.

శుభాకాంక్షలుచెబుతున్న బుల్లియ్య, నాయకులు

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం లో సోమవారం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఆమె మజ్జిగ పంపిణీ చేశారు. ఈనెల 15 నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్న దృష్ట్యా జాగ్రత్తలు పాటించడంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను గ్రామాల్లోని ముఖ్య కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎంవి.రమణ, విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న తహశీల్దార్

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -మండపేట

వైసిపి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక 25 వార్డులో కౌన్సిలర్ ముక్కా మేరీ స్వరూపరాణి ఆధ్వర్యంలో గడప.. గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైసిపి రాష్ట్ర నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబులు హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్, ముక్కా లోవలక్ష్మి దాలయ్య, కొవ్వాడ బేబీ అప్పనబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట

చిన్నారి వైద్యానికి సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక గణేష్ కాలనీకి చెందిన ముద్రగడ్డ యేసు రాజు కుమార్తె అరుణ కుమారి ఈనారోగ్యానికి గురైన విషయం విధితమే. బాలికను వైద్యం నిమిత్తం హైదరాబాద్ తరలించగా డాక్టర్లు చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని అందుకు సుమారు రూ.4.50 లక్షలు వరకు ఖర్చు అవుతుందన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ వైసిపి ప్రెసిడెంట్ రావాడ సత్తిబాబు సోమవారం రూ.10 వేలను సమకూర్చగా బాధిత కుటుంబానికి సర్పంచ్ నాతి లావణ్య, కుమార్ రాజా దంపతుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కర్రి సంజీవరెడ్డి, వి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సాయం చేస్తున్న సర్పంచ్ లావణ్య దంపతులు

లోక్ అదాలత్ సభ్యునిగా ప్రసాద్

ప్రజాశక్తి-రాజోలు

లోక్ అదాలత్ మెంబర్ గా రిటైర్డ్ ఎంపిడిఒ ఎల్‌వి.ప్రసాద్ నియమితులయ్యారు.ఈ మేరకు స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు రాజోలు మండల లీగల్ సెల్ అథారిటీ నుంచి ఉత్తర్వులు అందాయని ఆయన సోమవారం తెలిపారు. ఆయనతో పాటు న్యాయాది యేపుగంటి ఏడుకొండలు, సీనియర్ న్యాయవాది యువివి.ఉమామహేశ్వర రావులు నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల రాజోలు బార్ అససియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

పాత్రికేయ సోదరుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఎ చిట్టిబాబు తదితరులు

పాత్రికేయులకు ఎంఎల్ఎ కొండేటి పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట(మామిడికుదురు)

మాతృవియోగంతో బాధపడుతున్న విలేకరులు యేడిద వెంకటేశ్వరరావు, బాలకృష్ణ కుటుంబాలను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సోమవారం మామిడికుదురు మండలం పెదపట్నంలంక వారి స్వగృహం వద్ద పరామర్శించారు. పాత్రికేయ సోదరుల మాతృమూర్తి తుల సమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సర్పంచ్ సుందరినీడి రాజేష్ కుమార్, ఎంపిటిసి సభ్యులు కొమ్మల జంగమయ్య, బాల బాలాజీ దేవస్థానం ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఎంపిపి కుసుమ వనజ కుమారి, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, మామిడికుదురు హైస్కూల్ హెచ్ఎం సిహెచ్.నిరంజని,మామిడికుదురు పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ కటకంశెట్టి ఆదిత్య, మండల నాయకులు,అధికారులు పాత్రికేయసోదరుల కుటుంబాన్ని పరామర్శించారు.

'విజ్‌డమ్' ఘటనపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం రూరల్ బండారులంక విజిడమ్ ప్రయివేటు పాఠశాల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు డిమాండ్ చేశారు. విజిడమ్ పాఠశాల అనుకుని ఉన్న పాన్ షాప్ యజమాని పాఠశాల పక్కనే మంటలు వేయడం వల్ల, మంటలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ ఉండటంతో పొగ పాఠశాలను ఆవరించి విద్యార్థులను ఊపిరాడకుండా చేసిందని 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరంతా అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విద్యార్థులను పి డి ఎస్ యు నాయకులు సోమవారం పరామర్శించి పాఠశాలకు వెళ్లి సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆసుపత్రి వద్దనున్న డిఇఒ ఎం. కమల కుమారి, అమలాపురం తహశీల్దార్ ఎంఇఒలను కలిసి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో ప్రజాసంఘాల నాయకులు బొంతు రమణ, డాక్టర్ కోట హనుమంతరావు, నక్క శేఖర్ పాల్గొన్నారు.

లెక్చరర్‌గా ఎంపికైన వెల్ఫేర్ అసిస్టెంట్‌కు అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డేగల పల్లంరాజు డిగ్రీ కాలేజీలో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. లెక్చరర్ ఉద్యోగానికి జరిగిన రాత పరీక్షలో ఆయన ఎంపికయ్యారు. పల్లంరాజుకు ముమ్మిడివరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్ గా నియమాకపు ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు సోమవారం గుమ్మిలేరు సచివాలయంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు, సచివాలయ కార్యదర్శి పద్మావతి సమక్షంలో పల్లంరాజును సత్కరించారు. పలువురు ఉద్యోగులు పల్లంరాజును అభినందించారు.

ఘనంగా మొల్ల జయంతి

ప్రజాశక్తి - అంబాజీపేట

వాల్మీకి రామాయణాన్ని సాంస్కృతం నుంచి తెలుగులో కి అనువదించిన తొలి కవయిత్రి మొల్లమాంబ అని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వర రావు అన్నారు. అంబాజీపేట సీతారామ శాలివాహన సంఘం (కుమ్మరి పాలెం) ఆధ్వర్యంలో సోమవారం మొల్లమాంబ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి కోటబాబు, మానేపల్లి వీర బ్రహ్మం, మానేపల్లి నాగరాజు, రావి వీరబ్రహ్మం, పాలకొల్లు ఏసుబాబు, ఆదుర్తి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై దాడి

ప్రజాశక్తి - కోరుకొండ

మండలంలో బుచ్చింపేట, జంబుపట్నం గ్రామాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడు నిర్వహించారు. ఎస్ఐ శారదాసతీష్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 15 మంది జూదరులను అరెస్టు చేవారు. వారి నుంచి రూ.60 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. **ఆత్రేయపురం** బొబ్బర్లంక గ్రామ శివారు గోదావరి గట్టు దిగువన సోమవారం పేకాడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వద్ద నుంచి రూ.21 430 నగదు స్వాధీనుపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి- చాగల్లు

మండలంలోని గరప్పాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాగల్లు మండలం నందిగంపాడుకు చెందిన పెదమర్తి కర్నేలు, కొవ్వూరు మండలం మద్దూరుకు చెందిన భరత్, కె.ఆనందకుమార్ బైక్‌పై ఆదివారం అర్ధరాత్రి నిడదవోలు నుంచి నందిగంపాడు వెళ్తున్నారు. గరప్పాడు వద్దకు వచ్చే సరికి పంగిడి నుంచి నిడదవోలు వెళ్తున్న క్వారీ లారీ వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో కర్నేలు , భరత్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆనందకుమార్‌ను స్థానికులు మెరుగైన చికిత్స కోసం నిడదవోలు ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సిహెచ్.రమేష్ తెలిపారు. ఇద్దరు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కర్నేలు తండ్రి పెదమూర్తి శ్రీను చాగల్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జాతీయరహదారిపై జరిగిన ప్రమాదంలో..

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని అచ్చన్నపాలెం 16వ నెంబరు జాతీయ రహదారిపై, ఫ్లైఓవర్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు దేవరపల్లి మండలం సూర్యనారాయణపురం(సంజీవపురం) గ్రామానికి చెందిన రవ్వ నాగరాజు నల్లజర్లలోని అపోలో ఫార్మసీలో ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం స్కూటర్‌పై అనంతపల్లి వైపు నుంచి నల్లజర్ల వస్తున్నాడు. ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి బండి అదుపుతప్పి డివైడర్, ఆ పక్కనే ఉన్న సిమెంట్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తేనెటీగల దాడిలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

తాగునీటి ట్యాంకు పరిశీలించేందుకు వెళ్లిన మండలాధికారులను తేనెటీగలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇవి.. ద్రాక్షారామలో గల మంచినీటి ట్యాంకును జిల్లా కలెక్టర్ ఆదేశాలపై శుభ్రం చేయగా ట్యాంకులు పరిశీలించేందుకు వచ్చిన మండల ఇఒపిఆర్‌డి సెలెక్ట్ రాజును, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ రాహుల్‌ను, పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్య సుబ్రహ్మణ్యం లపై తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. వెంటనే అధికారులు ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రం లో చికిత్స అందించారు. వీరిలో ఇఒపిఆర్‌డి సెలెక్ట్ రాజును సుమారు 150 చోట్ల తేనెటీగలు కుట్టినట్లు ఆరోగ్య కేంద్రం వైద్యులు సందీప్ విలేకరులకు తెలిపారు వీరిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆయన వివరించారు అయితే అధికారులు ఎవరికీ ప్రాణాపాయం లేదని ఆయన తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - మండపేట

రాయవరం మండలం మాచవరం గ్రామంలోని 7-110 ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి 25 బ్యాగ్ లలో ఉన్న సుమారు 13.60 క్వింటాళ్ళ పిడిఎస్ బియాన్ని సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మాచవరం గ్రామానికి చెందిన మేడపాటి రామారెడ్డి రాయవరం పరిసర ప్రాంతాల కార్డుదారులు, మోటార్ సైక్లిస్టుల నుంచి బియ్యాన్ని రూ.17కు కొనుగోలు చేసి అనపర్తి, బిక్కవోలు పరిసర ప్రాంతంలోని ఇటుకబట్టి కార్మికులకు రూ.19కు విక్రయిస్తున్నారు. వీటికి ఎటువంటి బిల్లులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.59,400 ఉంటుందన్నారు. కాటాను సీజ్ చేసి అతనిపై 6-ఏ క్రింద కేసు నమోదు చేసి క్రిమినల్ కేసు నమోదుకు రాయవరం పోలీసు స్టేషన్ కు సిఫారసు చేశామని రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి రవి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ విజయ కుమార్, కానిస్టేబుల్ లోవకుమార్, కిషోర్, రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులు పాల్గొన్నారు .

'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ రావడంపై పలువురి హర్షం

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆర్ఆర్ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు రావటంపై సోమవారం పలువురు హర్షం వ్యక్తంచేశారు. వివరాలు ఇవి..

కొత్తపేట ఆర్ఆర్ఆర్ సినిమా తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పడం అందరికీ గర్వకారణమని కొత్తపేట మాజీ ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం పై కొత్తపేట టిడిపి నాయకులు చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. **ఆలమూరు** ఆర్ఆర్ఆర్ సినిమా తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పడం మనందరికీ గర్వకారణమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. **మండపేట** భారతీయ సినీ చరిత్రలో నవ అధ్యాయమని ఆస్కార్ గెలిచిన తొలి తెలుగు సినిమా ఆర్ ఆర్ ఆర్ కావడం గర్వకారణమని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.

యానాం వార్తలు

బడ్జెట్ పవేశపెడుతున్న సీఎం రంగస్వామి, సమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

రూ.11,600 కోట్లతో పుదుచ్చేరి బడ్జెట్

- యానాం ప్రభుత్వ ఆసువత్రిలో మోడరన్ ల్యాబ్ నిర్మాణం
- సమర్పించిన సిఎం రంగసామి

ప్రజాశక్తి - యానాం

2023-24 ఆర్థిక సంవత్సరానికి పుదుచ్చేరి వార్షిక బడ్జెట్‌ను రూ.11,600 కోట్లతో సిఎం రంగసామి సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో యానాంకు పలు శాఖలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు. యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలికసౌకర్యాల కల్పన, మోడ్రన్ ల్యాబ్ నిర్మాణం, ఆర్ అండ్ టిసిసి, ఎయిడ్స్ కంట్రోల్, ఫైలేరియా, మలేరియా, ఐడిఎస్‌పి, పెథాలజీ, బ్లడ్ బ్యాంక్ యూనిట్‌లు, మైక్రోబయోలజీ యూనిట్‌ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు, 70-79 వయస్సు గల వృద్ధులకు ఇచ్చే పింఛను రూ.3వేల నుంచి రూ.3,500కు పెంచారు. బోట్లకు డీజిల్ సబ్సీడీని ప్రకటించారు. రూ.2కోట్ల ఎంఎల్‌ఎ నిధులను దశలవారీగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కనకాలపేట డంపింగ్ యార్డు తరలింపు, వ్యర్థాల ద్వారా సేంద్రీయ ఎరువుతయారీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పశుసంవర్ధశాఖ ద్వారా సబ్సిడీపై టర్కీకోళ్ల పంపిణీ చేయనున్నారు. ఆర్ అండ్ కల్చర్‌లో ఎంఫిల్, పిహెచ్‌డి చేసే వారికి ఆర్థిక సాయం, ఆది ద్రావిడ శాఖ నుంచి కులాంతర వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.2.50లక్షలను రూ.3లక్షలకు పెంచారు. కనకాలపేట హైస్కూల్లో ఆధునిక సౌకర్యాల కల్పించనున్నారు.. యానాంలో వికలాంగులకు వసతిగృహాల ఏర్పాటు, తాత్కాలిక వసతి, జువనైల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని రేషన్ కార్డులకు ఏడాదికి 12 సిలిండెర్లకు ఒక్కోసిలిండర్‌పై రూ.300 సబ్సిడీని ప్రకటించారు. వరిసాగు రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ చేస్తారు. జనరల్ కేటగిరి రైతులకు 75శాతం, ఎస్‌సి రైతులకు 90శాతం మేర సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. కనకాలపేట ఇండోర్ స్టేడియంను పూర్తిస్థాయిలో అభివృద్ధి, ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందికి 7వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేస్తామన్నారు. పాఠశాలల్లో మిడ్డే మీల్స్‌తో పాటు యూనిఫామ్, దుస్తులు ఉచితంగా అందించనున్నారు. రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని కోపరేటివ్ సొసైటీలను కంప్యూటరీకరణ, ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. యానాంలో పెరుంతలైవర్ హౌసింగ్ స్కీమ్ రెండు, మూడు వాయిదాల సొమ్ము పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

- యానాం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

యానాం నియోజకవర్గంలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని గ్రామాలకు తాగునీటిని అందించాలని యానాం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సోమవారం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. కమిటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు మాట్లా డుతూ ఈ వేసవి ప్రారంభం నుండి తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని, తాగునీటి చెరువులు ముందస్తుగానే నింపాల్సి ఉండగా అవి నింపకపోగా, ధవళేశ్వరం పైపులైన్ నుండి మూడు క్యూసెక్కులు నీరు రావాలని అది కూడా ఈ పాటికే విడుదల చేయాలని కానీ అది అధికా రుల నిర్లక్ష్యంతో చెరువులు పూర్తిగా ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు. చెరువుల్లో పూడిక అధికమ వడంతో దానిని తొలగించిన అనంతరం చెరువులు నింపుతామని ఆర్ఎఒ మునిస్వామి కమిటీ సభ్యులకు తెలుపగా ప్రస్తుతం పూడిక తీత పనులు ప్రారంభించవద్దని ఒకవేళ పనులు ప్రారంభిస్తే ఖచ్చితంగా నీటి ఎద్దడి వచ్చి ప్రజలు ఇబ్బందులకు గురవు తారని తెలియ జేశామన్నారు. దరియాలతిప్ప ఆయకట్టుకు త్వరితంగా నీరు అందించాలని కోరామన్నారు. అధికారులు తాగునీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో చింతలపూడి సత్యనారాయణ, ఎస్ఆర్ ఎంటి మూర్తి, పులవర్తి శ్రీను, కొండమూరి భాస్కరరావు, నాయుడు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి

పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించి మంచి భవిష్యత్తు పొందాలని ఆర్ ఎ ఓ మునిస్వామి ఆకాంక్షించారు. ఆదిద్రావిడ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు యుడిసి ఉద్యోగాల రాతపరీక్షకు శ్రీనివాస కోచింగ్ సెంటర్ ఆధ్వరంలో ఇస్తున్న కోచింగ్ తరగతులను సోమవారం స్థానిక అంబేద్కర్ విజ్ఞాన భవనో ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ ఏడాది ఎక్కువగా వచ్చాయన్నారు. రాతపరీక్షలో ముఖ్యమైన కరెంట్ ఎఫైర్స్, మేథ్స్, సైన్స్, హిస్టరీ, రాజ్యాంగం తదితర అంశాలపై ఎక్కువగా శ్రద్ధ పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు రేఖాడి కృష్ణమూర్తి, నల్లా సూర్యప్రకాష్, నాయకులు పండు సిద్దార్థకుమార్, పెండెం సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యానాం సిఐగా షణ్ముగం

యానాం సిఐగా కె.షణ్ముగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన గూటం శివ గణేష్ ఉద్యోగ విరమణతో షణ్ముగం నూతన బాధ్యతలు స్వీకరించారు. గతంలో షణ్ముగం 2012 నుండి 2014 వరకు యానాంలో సబ్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేశారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

గోరిమేడు క్రీడా మైదానంలో హెూం మంత్రి నమ్మశివాయం

కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

పుదుచ్చేరి పోలీస్ శాఖలో పోస్టుల భర్తీకి గోరిమేడు పోలీస్ గ్రౌండ్‌లో 253 మంది కానిస్టేబుళ్లు,26 మంది డ్రైవర్ అభ్యర్థులకు సోమవారం ఉదయం 6 గంటల నుండి దేహదారఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పుదుచ్చేరి హోం మంత్రి నమ్మశ్శివాయం స్వయంగా సందర్శించి ప్రారంభిం చారు. యానాం, మాహే, కరైకల్‌తో పాటు పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 30 నియోజకవర్గాల నుంచి 14 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఏప్రిల్ మొదటి వారం వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.

ఐఐఎఫ్‌టి క్యాంపస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

-ఎంపి వంగా గీత

ప్రజాశక్తి - కాకినాడ

సెజ్ లో నిర్మించబోయే ఐఐఎఫ్‌టి క్యాంపస్ నిర్మాణ ప్లాన్

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ కాంపస్ నిర్మాణానికి కేంద్ర పభుత్వం అనుమతులు మంజూరు చేసిందని కాకినాడ ఎంపి వంగా గీత తెలిపారు. ఇందుకు కృషిచేసిన సిఎం జగన్మోహన్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పీయూష్ గోయల్, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్, కేంద్ర, రాష్ట్ర అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేపట్టేందుకు నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ కు అనుమతి లభించిందన్నారు. కాకినాడ సెజ్‌లో కేటాయించిన 25 ఎకరముల భూమిలో నిర్మించే ఈ క్యాంపస్‌లో కళశాల భవనాలు, పరిపాలన శాఖ భవనాలు, బాలురు, బాలికల హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వాటర్స్, స్పోర్ట్స్ సౌకర్యాలకు అధునాతనమైన ఆడిటోరియం, ఇతర పనులకు అంచనాలు తయారు చేసే పని ప్రారంభిస్తామన్నారు. మొదటి విడత పనుల కోసం రూ..230 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు.. ఎన్‌బిసిసి ఈ పనుల కోసం టెండర్ ప్రోసెస్ ప్రారంభించిందన్నారు.

రూ.1.50 లక్షల మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

యానం నుంచి కరప మండలం అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 1,50 లక్షల విలువ గల మద్యం స్వాధీనం చేసుకుని, ఒక కారు, ఒక బైక్‌ను సీజ్ చేసినట్టు ఎఎస్‌పి పి. శ్రీని వాస్ సోమ వారం తెలిపారు.. అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, ఎస్ఇబి ఆధ్వర్యంలో యానాం నుంచి కరప మండలానికి కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.1.5లక్షల విలువ గల మద్య బాటిళ్లతో తరలిస్తున్న ముగ్గురిని కాకినాడ అన్నమ్మ ఘటీ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. యానాంకు చెందిన రఘు వంశీ (సప్లయిర్), కరప మండలానికి గూరుపుడి కిచెందిన రవికుమార్ (కొనుగోలుదారుడు), హరికృష్ణలను అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎఎస్‌పి పి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసు లో ముద్దాయిలను అరెస్ట్ చేయడానికి కషి చేసిన డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ సీహెచ్. అజయ్ కుమార్ సింగ్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్‌స్పెక్టర్, బి. వేంకటేశ్వర రావు, ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్, జె.విజయ్ కుమార్, సిబ్బంది ఇ. ప్రసాద్, జి. అప్పారావు, కె. నవీన్, జి. వెంకటరమణ, వి. భాస్కర్ రావు, జె. రాజేంద్రప్రసాద్, ఎన్. దినేష్ నాయుడులను ఎస్‌పి శరవీంద్రనాథ్ బాబు అభినందించారు.

గ్రామపంచాయితీ కార్యాలయము - అంతర్వేదిపాలెం

తేది. 10-03-2023

టెండరు ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేదిపాలెం గ్రామ పంచాయితీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 28-03-2023 సం॥రం తేదీ మంగళవార మధ్యాహ్నం గం॥3:00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥3:30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవలెను.

వ.నెం.	వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పబ్లిక్ హెల్ సామాగ్రి	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
2.	స్టేషనరీ	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
3.	బుక్స్ & ఫారమ్స్	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
4.	వీధిలైట్లు రిపేరియర్	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
5.	ఆర్.డబ్ల్యూ.యస్. పైపులేను విడిభాగములు	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **శ్రీమతి నల్లి లీలావతి**
సర్పంచ్, గ్రామ పంచాయితీ అంతర్వేదిపాలెం

సం/- **శ్రీ అడబాల శ్రీనివాస్**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ అందర్వేదిపాలెం

ప్రముఖులకు నూకాంబిక ఉత్సవ కమిటీ ఆహ్వానం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరులో నూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలకు ఆలయ చైర్మన్ నూకపెయ్యి సూరి బాబు, కార్య నిర్వహణ అధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం పలువురికి ఆహ్వాన పత్రికలు అందించారు. అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాజమహేంద్రవరం ఎంపీ మార్గని భరత్, కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి తదితరులు ఉన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న హోప్‌ఫర్ ఛేంజ్ సభ్యులు

నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో హెూప్ ఫర్ ఛేంజ్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవ స్థాపకులు లక్ష్మీ నాగేంద్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్స రాలుగా తమ సంస్థ తరపున రక్తదానం, నిస్సహాయులకు నిత్యవసర సరుకులు పంపిణీతోపాటు అనాథ పిల్లల సంరక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు, డాక్టర్ శిరీష, అడబాల రత్న ప్రసాద్, రాకేష్, స్వరూప, మణికంఠ, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

9 వాహనాలపై కేసుల నమోదు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 9 వాహనాలపై కేసుల నమోదు చేశామని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ సోమ వారం తెలిపారు. మూడు వాహనాలకు రూ.60 వేల అపరాధ రుసుము విధిం చినట్లు తెలిపారు.వాహనదారులు రవాణా చేసే సరుకు సంబంధించిన వే బిల్లులు, రిజిస్ట్రేషన్ పేప ర్లతో ప్రయాణిం చాలని ఆయన సూచించారు. లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వస్తువు కొంటే బిల్లు తప్పనిసరి

ప్రజాశక్తి - పెద్దాపురం

కొన్న ప్రతి వస్తువుకు సంబంధించి బిలుల తప్పని సరిగా తీసుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి సూచించారు. 1 , 2 వార్డులకు సంబంధించి పాత సచివాలయంలో నిర్వహించిన వినియోగ దారుల చట్టంపై అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, వినియో గదారులు మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే జిల్లా వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా వినియోగ దారుల చట్టంపై మ్యాగజైన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ ఎన్.రాజ్ కుమార్,వెల్ఫేర్ సెక్రెటరీ టి విజయ్ కుమార్,టౌన్ ప్లానింగ్ సెక్రటరీ బి.చంద్రశేఖర్, మహిళా పోలీసు బి.సీతామహాలక్ష్మి, పారిశుధ్య కార్యదర్శి దాదాజీ, డేటా సెక్రటరీ ఎస్.కె సాహిద్దిన్, విఆర్ఓ ఎస్.బంగా రమ్మ, ఆర్ అఖిల్, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్ రావు, సభ్యులు కెవివి లక్ష్మి పాల్గొన్నారు.

బాల్యం నుంచే ఆర్థిక క్రమశిక్షణ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

నేటి యువతకు కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలియక పోవడంతో ఆర్థిక క్రమశిక్షణ లోపించి కుటుంబ పోషణ లో ఇబ్బంది పడుతు న్నారని దీన్ని అధిగమిం చడం కోసం బాల్య దశ నుంచి పొదుపు అలవరచాలని సర్పవరం జంక్షన్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోఅడబాల రత్న ప్రసాద్ అధ్యక్షత జరిగిన అవగాహన సదస్సులో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధ రాజు సత్యనారాయణ రాజుసూచించారు. ఆదాయంలో కొంత సొమ్మును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో ప్రతికూల సమస్యనైనా ఎదుర్కోగలమనే ధీమా ఏర్పడు తుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లోపిస్తే కుటుంబంలో అశాంతి, భవిష్యత్ పట్ల అనిశ్చితి, కుటుంబ పోషణలో ఇబ్బంది, పిల్లల పెంపకంలో అశ్రద్ధ వంటి సమస్యలు నిత్యం వెంటాడుతాయన్నారు.

ప్రయివేటు స్కూళ్లలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు అన్ని ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రవేశాలు అమలు చేసి 1 తరగతి విద్యార్థుల నమోదులో 25 శాతం సీట్లు కేటాయించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించినటు ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో అర్హత కలిగిన పిల్లలకు 1వ తరగతి నుండి నమోదులో 25 శాతం సీట్లు కేటాయించి ఫీజు రీయింబర్సుమెంట్ పద్ధతిన 2023-24 ఏడాదికి ప్రవేశం ప్రతి పాఠశాలలో తప్పక కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గృహ సారథులు, వాలంటీర్లకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో సర్పంచ్ అనసూయ సాయిబాబు అధ్యక్షతన గృహ సారథులు, వాలంటర్లీతో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. శివల గ్రామ కన్వీనర్ అంబటి తుకారం గ్రామాల్లో నియమించిన గృహసారథులు వాలంటీర్లు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు పార్టీని నడిపించాల్సిన బాధ్యత గృహసారథులు వాలంటీర్లు కన్వీనర్లపై ఉందన్నారు. వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్య నారాయణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత గృహసారథులు, వాలంటీర్ల పై ఉందన్నారు. ఈ నెల 18 నుంచి వారు చేయాల్సిన పనులు విధి విధానాల వివరించారు.

దస్తావేజులు పోయినవి

కాకినాడ నగరం, ప్రేజరుపేటకు చెందిన పినపోతు లోవతల్లి, భర్త లేటు నరసింహమూర్తికి చెందిన ఇంటి దస్తావేజు నెంబర్లు 3319/1979,1725/1979 కాకినాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంనందు రిజిష్టరు కాబడినవి. ఈ ఒరిజినల్ క్రయదస్తావేజులను జెరాక్సు నిమిత్తం ది.23.2.23న మా ఇంటి నుండి కాకినాడ మెజెస్టిక్ సెంటర్‌వైపునకు తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. పరిసర ప్రాంతాల్లో వెదికినా దస్తావేజులు కనపడలేదు. పైన తెలిపిన నా యొక్క ఒరిజనల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియ చేయవలిసినదిగా కోరుతున్నాను.

అడ్రసు:
పినపోతు లోవతల్లి
డోరు నెం.23-1-7, ప్రేజరుపేట
వార్ఫురోడ్డు, కాకినాడ, కాకినాడ జిల్లా.
సెల్: 96030 69897

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 462/2022

_బిట్వీన్:_
కోలా సత్యనారాయణ ...వాది
మరియు
కోలా బాబూరావు వగైరా ...ప్రతివాదులు

_డి-1:_ కోలా బాబూరావు, తండ్రి: లేటు గోపాలం, 53 సం॥లు, C/o. చిక్కం బూరయ్య, వెంకన్న బాబు గుడి దగ్గర, రామేశ్వరం, పెదపూడి మండలం.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పై కేసు **ది.31-03-2023నకు వాయిదా వేసినారు. కాబట్టి సదరు వాయిదా రోజున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలియ జేసుకొనవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఎ.వి.సిహెచ్.ఎస్.ఎస్.మూర్తి
ఎస్.మూర్తుజా
కాకినాడ,
13-03-23. అడ్వకేట్స్, కాకినాడ.
సెల్: 98483 38335

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జివారి కోర్టులో
C.M.A. 30/2021

Between:
1) TOLEM LAKSHMI
2) TOLEM VEERRAJU
3) TOLEM LOVARAJU
4) TOLEM SIVA ...Appellants
and
1) GOLLAPALLI DURGA BHAVANI
W/o. Hari Phani Kiran,
D.No. 64-4-7, Pratap Nagar,
Kakinada.
2) MUMMIDI RAJABABU
Ganganapalli. ...Respondents

ఇందుమూలముగా 1వ రెస్పాండెంటు అయిన మీకు పై అప్పీలు కేసులో ఎన్నిసార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 17-03-2023వ** తేదీనాటికి వాయిదా వేసియున్నారు. ఆరోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అడ్డేపల్లి మురళీధర్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
కాకినాడ.
ది.13-03-2023
ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 98491 70270

పాస్‌పోర్టు పోయినది

నా పేరు పినక సునీల్, తండ్రి: గణేశ్వరరావు అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు అథారిటీ వారు ది.13-06-2013న నెం. **L1631848** **నెంబరు గల పాస్‌పోర్టు** మంజూరు చేసినారు. ది.25-02-2023వ తేదీన నా ఇంటి నుండి చర్చి సెంటరుకు జిరాక్సు నిమిత్తం నా ద్విచక్ర వాహనంపై వెళ్ళగా మార్గమధ్యలో నా పాస్‌పోర్టు ఎక్కడో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

పి.సునీల్, తండ్రి: గణేశ్వరరావు,
డో.నెం.4-2-36, దత్త నగర్,
వై.ఎస్.ఆర్.గార్డెన్స్, పిఠాపురం, పిఠాపురం మండలం,
కాకినాడ జిల్లా. సెల్: 83415 93569

గ్రామపంచాయితీ కార్యాలయము - మలికిపురం

రి.క.నెం. 8/2023

తేది. 10-03-2023

టెండరు ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపుర మండలం, మలికిపురం గ్రామ పంచాయితీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 28-03-2023 సం॥రం తేదీ మంగళవార మధ్యాహ్నం గం॥3:00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥3:30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవలెను.

వ.నెం.	వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పబ్లిక్ హెల్ సామాగ్రి	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
2.	స్టేషనరీ	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
3.	బుక్స్ & ఫారమ్స్	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
4.	వీధిలైట్లు రిపేరియర్	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-
5.	ఆర్.డబ్ల్యూ.యస్. పైపులేను విడిభాగములు	ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **గెడ్డం రాజ్యలక్ష్మీ**
సర్పంచ్, గ్రామ పంచాయితీ మలికిపురం

సం/- **బి.శ్రీహరి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ మలికిపురం

గ్రామ పంచాయతీ కార్యాలయము - ఇంద్రపాలెం

రి.క.నెం. 52/2022-2023

తేది: 13-03-2023

టెండరు నోటీసు

కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామపంచాయితీకు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరములో గ్రామపంచాయితీ నిధులతో ఈ దిగువ తెలిపిన విధంగా అవసరమైన కాంట్రాక్టు పద్ధతి పైపారిశుద్ధ్య కార్మికుల సేవలు చేయుటకు, మరియు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్య పనిముట్లు, పబ్లిక్ హెల్త్ కలరా మందులు, స్టేషనరీ అండ్ బుక్స్ & ఫారమ్స్ మరియు ఎలక్ట్రికల్ విడి భాగములు వగైరా సప్లయి కొరకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది.20-03-2023 సోమవారము మధ్యాహ్నం 12:00 గంటల వరకు తీసుకొనబడి, అదే రోజు మధ్యాహ్నం 02:00 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లు దాఖలా చేయుటకు చెల్లించ వలసిన ధరావత్తు పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతీ, ఇంద్రపాలెం వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డిలు /MR ద్వారా గాని చెల్లించిన రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది.18-03-2023వతేది సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యూళ్ళ రేటు, టెండరు షరతులు, ఇతర వివరములు ఈ కార్యాలయం పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవలెను. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును మరియు ఎట్టికారణము చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దుపరుచుటకు గాని పంచాయితీ కార్యదర్శివారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	టెండరు కాల పరిమితి	వివరములు	చెల్లించవలసిన టెండరు ధరావత్తు (మనిషి ఒక్కింటికి)
1.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు శానిటరీ మేస్త్రి సేవలు -2	100/-
2.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు PWS ఆపరేటర్ సేవలు -1	100/-
3.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు లైబ్రరియన్ సేవలు -1	100/-
4.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు కంప్యూటర్ ఆపరేటర్ సేవలు -1	100/-
5.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు బిల్ కలెక్టర్ సేవలు -2	100/-
6.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు డ్రైన్ క్లీనర్ సేవలు -3	100/-
7.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు పారిశుధ్య పని స్వీపర్ల సేవలు -26	100/-
8.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు ఎద్దు సప్లై దారు సేవలు -1	100/-
9.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు కార్టు డ్రైవర్ సేవలు -1	100/-
10.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు ట్రాక్టర్ డ్రైవర్ సేవలు -2	100/-
11.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	కాంట్రాక్టు బరియల్ గ్రౌండ్ వాచ్‌మెన్ సేవలు -1	100/-
12.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై	500/-
13.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	పారిశుధ్య పనిముట్ల సప్లై	500/-
14.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	పబ్లిక్ హెల్త్ కలరా మందులు (బ్లీచింగ్, ముగ్గు, పినాయిల్, దోమల మందులు వగైరా)	500/-
15.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	స్టేషనరీ, బుక్స్ అండ్ ఫారములు సప్లై కొరకు	500/-
16.	01-04-2023 నుండి 31-03-2024 వరకు	ఎలక్ట్రికల్ సామానులు, LED లైట్లు విడి భాగములు, LED లైట్లు ఫిట్టింగులు సప్లై	500/-

పైన పట్టిక నందు తెలిపిన సేవలకు మరియు వివిధ సామానుల సప్లై కొరకు టెండర్లు కోరడమైనది.

సం/- **ప్రత్యేక అధికారి**
గ్రామ పంచాయితీ ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం

పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం